


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సోమవారం 15 సెప్టెంబర్ 2025 పేజీలు 04

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

### జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**... టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపెల్లి మధు.**



**మంచిర్యాల, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

అర్హత గల జర్నలిస్టులు అందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగ చేసుకోవాలని టి డబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షులు మిట్టపెల్లి మధు, కార్యదర్శి సత్య గౌడ్‌లు సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశంలో సభ్యులను ఉద్దేశించి వారు మాట్లాడారు."మన వృత్తి ప్రజాసేవతో ముడిపడి ఉంది. అయితే మనలో చాలా మంది ఆర్థికంగా బలహీన వర్గానికి చెందినవారమే. కాబట్టి ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలను కూడా అందరికీ చేరేలా చేయడానికి మనం కృషి చేయాలి" అని వారు పేర్కొన్నారు.జర్నలిస్టులు కేవలం వార్తా సేకరణలోనే కాకుండా, సంఘటిత శక్తిని వినియోగించి అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలని సూచించారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలను సంప్రదించి జర్నలిస్టుల గృహావసరాల డిమాండ్‌ను సమర్పించాలని సభ్యులకు సూచించారు.జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు.మన సమస్యలను పరిష్కరించుకోవడానికి కూడా అదే ధోరణిలో ముందుకు సాగాలని,సంఘటిత కృషితోనే మన గృహావసర సమస్యలు పరిష్కారమవుతాయి" అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కామెర వెంకటస్వామి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శానగొండ శ్రీనాథ్,సంయుక్త కార్యదర్శి సందీప్,వీరస్వామి ,ఈసీ మెంబర్లు వేణుగోపాల్ ,సతీష్ శ్రీనాథ్,ప్రవీన్,రాజు తదితరులు పాల్గొన్నారు.

### దేశ వ్యాప్తంగా బొగ్గు గని ప్రమాదాలలో

# ఎక్స్ గ్రేసియా పెంచాలి

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

దేశ వ్యాప్త బొగ్గు గనుల ప్రమాదాలకు ఎక్స్ గ్రేసియా 15లక్షల నుండి 25లక్షలకు పెంపుకు నిర్ణయం, వెల్లడించిన కొత్త కాపు లక్ష్మారెడ్డి, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జెబిసిసిఐ సభ్యులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన 2024 డిసెంబర్ 17న న్యూఢిల్లీలో నిర్వహించిన బొగ్గు గనుల భద్రతపై స్టాండింగ్ కమిటీ 49వ సమావేశంలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) జాతియ నాయకులు, సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ కొత్త కాపు లక్ష్మారెడ్డి



ప్రతిపాదించి వెంటనే ఆమోదం తెలిపిన సేఫ్టీ ఆన్ స్టాండింగ్ కమిటీ బొగ్గు తవ్వకం సహజంగానే ప్రమాదకరమైందని, బొగ్గు ఉత్పత్తి ప్రతి సంవత్సరం పెరుగుతున్న కొద్దీ కార్మికులలో ఆందోళన, ఒత్తిడి మరింతగా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ( మిగితా...2లో )

### సాకేర గ్రామ అభివృద్ధికి

# తోడ్పాటును అందిస్తాను

**- ఆదిలాబాద్ ఎంపీ నగేష్**

**బోథ్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని సాకేర గ్రామాన్ని అన్ని రంగాలలో



అభివృద్ధి చేస్తానని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఆయన ఆదివారం సాకేర గ్రామంను సందర్శించారు. కాగా గ్రామానికి వచ్చిన ఎంపీని గ్రామ పెద్దలు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. మిగితా. 2లో

# అత్యాశకు పోవద్దు

## సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

**◆ సైబర్ మోసాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయండి ◆ ఈవారం 20 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ ◆ ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదిలాబాద్,సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్**

దేశంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అప్రమత్తత అవగాహన తప్పనిసరి అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఆదివారం ఒక ప్రత్యేక ప్రకటనల ద్వారా వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన అత్యాశే సైబర్ నేరగాళ్ల కు అవకాశం అవుతుందని తెలిపారు. ఎప్పుడైనా, ఎక్కడైనా మనిషి అత్యాశను ఆసరాగా చేసుకొని మోసాలు జరుగుతాయిఅని, సైబర్ నేరగాళ్లు సైతం ఇలాగే ఒకటికి రెండు రెట్లు సంపాదించొచ్చని ఆశపెట్టి



మీతో కొంత డబ్బుతో పెట్టుబడులు పెట్టిస్తారు, ఆ తర్వాత మీ నుంచి సర్వం దోచేస్తారు అని రూపాయి కి వంద రూపాయలు వస్తున్నాయంటే అనుమనించాల్సిందే అని ప్రజలకు సూచనలు ఇచ్చారు.మల్టీలెవెల్ మార్కెటింగ్, చైన్ కంపెనీల ప్రచారాలను నమ్మి మోసపోకండి. ఇలా నకిలీ వ్యక్తులతో భ్రమ కల్పించి ఒకరిద్దరికి బహుమతులు ఇచ్చి ఆశలు రేకెత్తిస్తారు. ఇంట్లోనే ఉంటూ సులభంగా డబ్బు సంపాదించొచ్చని మాయమాటలు చెప్తారు. ఇలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ( మిగితా...2లో )

# రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రం

**- కాంగ్రెస్ ప్రభుత్వం దగా రాజ్యమైందంటూ విమర్శలు - ఒక్క సంచి యూరియా దొరకక రైతులు పడిగాపులు- కేసీఆర్ చెప్పిన మాట నిజమైందని గుర్తు చేస్తున్న రైతులు - బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పెంటన్న**




**సిరికొండ, సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పెంటన్న తీవ్రంగా విమర్శించారు. ఆదివారం స్థానికంగా మీడియాతో మాట్లాడిన ఆయన, ఒక్క సంచి యూరియా కోసం రైతులు పట్టా పుస్తకాలు, చెప్పులు లైన్లో పెట్టి గంటల తరబడి నిలబడి ఇబ్బందులు పడుతున్నా, కాంగ్రెస్ ప్రభుత్వానికి చలనం లేదని ఆరోపించారు. రైతు రాజ్యం కాదని, ఇది కాంగ్రెస్ దగా రాజ్యంగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. రైతులు పత్తి, మొక్కజొన్న పంటలకు కీలకదశలో యూరియా కోసం అరిగోసపడుతున్నా, ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. రైతులకు ఒక్క సంచి యూరియా ఇవ్వలేని ప్రభుత్వం, లక్షల కోట్లతో ఫ్యూచర్ సిటీలు, ప్రాజెక్టులు కడతామని చెప్పడం హాస్యాస్పదమని ఆయన విమర్శించారు. మిగితా. 2లో

### ప్రజల సౌకర్యం కోసమే

# రైళ్ల నిలుపుదల

**...ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**



2లో

# అత్యాశకు పోవద్దు-సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు

**- సైబర్ మోసాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నంబర్ 1930 కి పిర్యాదు చేయండి- ఈవారం 20 సైబర్ ఫిర్యాదుల స్వీకరణ**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

**మొదటి పేజీ తరువాయి...**

ఇలా పోలీస్ అధికారుల ఫోటోలు డీపీగా పెట్టుకొని అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మీకు సంబంధించిన వాళ్లు పట్టుబడ్డారని, లేదా వాళ్ల పేరు మీద ఇల్లీగల్ డ్రగ్స్ కొరియర్లు వచ్చాయని, వాళ్లు ఇంకేదో పెద్ద తప్పు పని చేశారని మిమ్మల్ని టెన్షన్లో పెట్టి బురిడీ కొట్టిస్తారు. అలాంటి ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి.లాటరీ తగిలిందని వచ్చే వాట్సాప్ మెసేజ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి. అపరిచిత వ్యక్తులు పంపించే లింకులను క్లిక్ చేసి, లేదా సోషల్ మీడియాలో కనిపించే లింకులని క్లిక్ చేసి మోసపోవద్దు. తస్మాత్ జాగ్రత్త!అనధికారిక లోన్ యాప్స్ నుండి చిన్న క్లిక్ తో మీకు లోన్ వస్తుందనుకుంటే అంతకంటే పెద్ద అగాధంలో పడతారు. వాళ్లు లోన్ ఇస్తున్నప్పుడు మీ ఫోన్లో డేటాను తస్కరించి అందులోని కాంటాక్ట్ లకు అభ్యంతరకమైన మెసేజులు పంపుతారు.అట్టి లోన్ యాప్స్ పట్ల తస్మాత్ జాగ్రత్త.ఆదిలాబాద్ జిల్లా పరిధిలో ఈ వారం రోజుల వ్యవదిలో జరిగిన సంఘటనలు.నేరేడుగోండా మండల కేంద్రంలోని ఒక వ్యక్తి లోన్ ఆప్ ద్వారా మోసపోయాడు, లోన్ వచ్చిందని ప్రాసెసింగ్ ఫీస్ పేరుతో విడుదలవారీగా బాధితుని వద్ద నుండి1,17,700/-తస్కరించడం జరిగింది.అలాగే ఆదిలాబాద్ టు టౌన్ పరిధిలో టెలిగ్రామ్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్ చేయాలని బాధితుని 40 వేల రూపాయలను తిరస్కరించడం జరిగింది. ఇంస్టాగ్రామ్ నందు పిల్లల బొమ్మలు కొనుగోలుకై విడతలవారీగా బాధితుని వద్దనుండి 12 వేల రూపాయలను తీసుకొని మోసం చేయడం జరిగింది.ఆదిలాబాద్ వన్ టౌన్ పరిధిలో బాధితునికి తమ కుమారుడు కేసు నందు ఉన్నాడంటూ బాధితుని వద్ద నుండి 30 వేల రూపాయలను ఫేక్ పోలీస్ అధికారి పేరుతో తస్కరించడం జరిగింది.టెలిగ్రామ్ ద్వారా తెలియని లింకులను ఉపయోగించడంతో బాధితులు తమ వివరాలను డబ్బులను సైబర్ నేరగాలచే మోసపోవడం జరుగుతుందని జాగ్రత్తలు వహించాలని సూచించారు. ఈవారం జిల్లా వ్యాప్తంగా 20 సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని ప్రజలు అప్రమత్తతో వ్యవహరిస్తూ సైబర్ నేరానికి గురైన వెంటనే లేదా జాతీయ సైబర్ వెబ్సైట్ నందు ఫిర్యాదులను నమోదు చేసి త్వరితగతిన సహాయం పొందాలని సూచించారు.

## సాకేర గ్రామ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాను

## - ఆదిలాబాద్ ఎంపీ నగేష్

**మొదటి పేజీ తరువాయ...**

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ నగేష్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో తన విజయంలో మీరంతా అండగా నిలిచారని నా పట్ల మీరు చూపిన అభిమానాన్ని తాను ఎప్పుడు మర్చిపోనని అన్నారు. గ్రామానికి వచ్చిన ఎంపీకి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న ఎంపీ సానుకూలంగా స్పందించారు. తప్పకుండా వీలైనంత తొందరగా సమస్యల పరిష్కారానికి తోడ్పాటును అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు, బీజేపీ బోథ్ మండల అధ్యక్షుడు బోరే రవీందర్, సీనియర్ నాయకులు జీవి రమణ, కనపర్తి చంద్రశేఖర్, మిట్కరే రాజేశ్వర్, ఉగాది రావు మహిపాల్, శంకర్ నారాయణ, వెంకటేష్, కే. రాజేశ్వర్ రెడ్డి, సుభాష్, శేఖర్, పోతన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నాళ్లీ పరుపుల పల్లె వాసులకు వరద కష్టాలు

**బోథ్, సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్:** అదిలాబాద్ జిల్లా సోనాల మండలంలోని పరుపులపల్లె వాసులకు వర్షాకాలం వస్తే చాలు గుండెల్లో గుబులు పుడుతుంది. పరుపుల పల్లెకు నేటికి సరైన రోడ్డు మార్గం లేదు. మార్గ మధ్యలో వాగులు ఉండడం వాటిపై బ్రిడ్జిలు లేకపోవడంతో అవి చిన్న పాటి వర్షానికే రోడ్డు పై పొంగిపొర్లుతున్నాయి. దీంతో వివిధ పనుల నిమిత్తం పల్లెవాసులు బిక్కుబిక్కుమంటూ వరద ప్రవహంను దాటుతూ పల్లెకు రాకపోకలు కొనసాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఏడాది ఇదే పరిస్థితి తలెత్తుతుండగా, వర్షాల సమయంలో గ్రామస్తులు, ముఖ్యంగా విద్యార్థులు ప్రాణాలను పణంగా పెట్టి ఆ వాగును దాటి పాఠశాలకు వెళ్ళాల్సి వస్తోందని వాపోతున్నారు. రహదారి సైతం లేకపోవడం వల్ల వాహన రాకపోకలు కూడా పూర్తిగా నిలిచిపోతున్నారు. స్వరాష్ట్రంలో నైనా తమ కష్టాలు తొలగిపోతాయని భావించిన పల్లెవాసుల కల నేటికి నెరవేరకపోవడం ఆదివాసీల అభ్యున్నతి పట్ల పాలకుల చిత్తశుద్ధికి అద్దం పడుతోంది.సరైన రోడ్డు మార్గం లేకపోవడంతో పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ వాగును దాటాల్సివస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరోగ్య పరమైన అత్యవసర పరిస్థితి వస్తే పల్లె ను దాటే విలులేక ప్రాణాలను పణంగా పెట్టాల్సివస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు మరియు వంతెన నిర్మించాలని పరుపులపల్లె గ్రామస్తులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



## రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రం

**- కాంగ్రెస్ ప్రభుత్వం దగా రాజ్యమైందంటూ విమర్శలు**

**- ఒక్క సంచి యూరియా దొరకక రైతులు పడిగాపులు**

**- కేసీఆర్ చెప్పిన మాట నిజమైందని గుర్తు చేస్తున్న రైతులు**

**- బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు పెంటన్న**

**సిరికొండ, సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్,**

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రైతు బందు, రుణమాఫీ వంటి పథకాలు బలంగా అమలైనప్పటికీ, కాంగ్రెస్ వచ్చాక పరిస్థితి మారిపోయిందని ఆయన అన్నారు. రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు 2500 ఆర్థిక సహాయం, పెన్షన్ పెంపు, బంగారం పథకం వంటి హామీలన్నీ గాలిలో కలిసిపోయాయని ఆరోపించారు. రైతు భరోసా పేరుతో ఉన్న రైతు బందును ఎగొట్టారని, వరి బోనస్, 24 గంటల ఉచిత కరెంట్ హామీలు అమలు కాలేదని మండిపడ్డారు. రైతులు యూరియా కోసం రాత్రింబవళ్ళు తిండి, నిద్రలు మానేసి వ్యవసాయ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్న ఈ ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో యూరియా అందకపోతే దిగుబడులు దెబ్బతిని రైతులు భారీ నష్టాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణం యూరియా కొరతను నివారించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెంటన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్బాల్, రోహిదాస్, విజయ్, చందు, లతీఫ్, సునీల్, మల్లేష్, లక్ష్మణ్, కృష్ణ గణేష్, గంగన్న, రాజు , స్వామి, నరేష్, సతీష్,గంజానంద్,ఇందర్, అక్తర్, అక్బర్ అలీ, రాజేష్, మహమ్మద్, ఆశ్రాఫ్, అలీ, అబ్బుసేన్, నర్సింలు, సులేమాన్,ఈశ, సంతోష్, ఇస్తారి, ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టుకు

### కొనసాగుతున్న వరద ఉధృతి

**- 5 గేట్లు ఎత్తి వేత**

**కడెం, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గత 3 రోజులుగ కురుస్తున్న భారీ వర్షాలకు కడెం ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతుంది.దీంతో అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నరు.ఇన్ ఫ్లోగా ప్రాజెక్టు లోకి 13891 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతుండటంతో ప్రాజెక్టు 5 వరద గేట్లు ఎత్తి అవుట్ ఫ్లోగా 31923 క్యూసెక్కుల నీటిని దిగవనున్న గోదావరిలోకి అధికారులు వదులుతున్నారు.కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు 4.699 టీఎంసీలు కాగ ప్రస్తుత నీటి మట్టం 697.425 అడుగులు 4.069 టీఎంసీలలో ప్రాజెక్టు నీటి సామర్థ్యం కొనసాగుతుంది. కడెం ప్రాజెక్టు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రవాహ ప్రాంతాలకు ఎవరు కూడా వెళ్లకూడదని ప్రాజెక్టు అధికారులు సూచిస్తున్నారు.



**దేశ వ్యాప్తంగా బొగ్గు గని ప్రమాదాలలో**

## ఎక్స్ గ్రేసియా పెంచాలి

**మొదటి పేజీ తరువాయి...**

కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని శాస్త్రీయ అధ్యయనాల ఆధారంగా సమగ్ర స్వల్పకాలిక, దీర్ఘకాలిక భద్రతా ప్రణాళికలు రూపొందించాలి అని ఆయన సూచించారు. గనులలో ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు సరైన మద్దతు అందించడానికి ప్రస్తుతం ఉన్న ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని15 లక్షల నుండి 50 లక్షల వరకు పెంచాలని ఆయన డిమాండ్ చేసినారు. దేశంలో ఉన్న బొగ్గు కంపెనీలలో పరిహార విధానాలు ఒకే మాదిరిగా వర్తింప చేయాలని కూడా కోరారు. ఉదాహరణకు %-% ఎన్ ఎల్ సి ఐ ఎల్, ప్రమాదంలో మరణించిన ముగ్గురి ఉద్యోగుల కుటుంబాలకు 15 లక్షల పరిహారం కూడా ఇవ్వబడలేదు. ఎస్ సి సి ఎల్ లో మాత్రం కేవలం 10 లక్షలు మాత్రమే అందించారు. ఇలాంటి అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేసినారు. నిరంతర అవిశ్రాంతమైన పోరాట ఫలితంగానే, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఎక్స్ గ్రేషియా మొత్తాన్ని 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచినందుకు సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ హర్షం వ్యక్తం చేస్తోంది, సింగరేణిలో కూడా తక్షణమే అమలు చేయాలని సింగరేణి కాల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ డిమాండ్ చేసినారు. కార్పొరేట్ బ్యాంక్ ఖాతా కలిగిన ప్రతి ఉద్యోగికి ఉచితంగా ఒక కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని కోల్ ఇండియాలో అమలు చేయించడం కూడా అఖిల భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ (ఏ బి కే యం ఎస్ – బి ఎం ఎస్) చేసిన దీర్ఘకాలిక పోరాటానికి లభించిన సత్ఫలితమేనని ఒక ప్రకటనలో యాదగిరి సత్తయ్య అధ్యక్షులు తెలిపినారు.

## ప్రజల సౌకర్యం కోసమే రైళ్ల నిలుపుదల

**...ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**కాగజ్నగర్ టౌన్ సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో ఆదివారం ట్రైన్ నెం.12591 గోరఖపూర్- యశ్వంతపూర్ సూపర్ ఫాస్ట్ రైలుకు నూతనంగా హాల్టింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు హాల్ట్ అయిన రైలుకు జెండా ఊపి సిగ్నల్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కోసమే పలు రైళ్లకు నిలుపుదల ఇవ్వడం జరిగిందని, అందులో భాగంగా శుక్రవారం సంఘమిత్ర ఎక్స్ప్రెస్ ను, ఈ రోజు ఆదివారం యశ్వంతపూర్ ఎక్స్ప్రెస్, రానున్న మంగళవారం పాటలీపుత్ర ఎక్స్ ప్రెస్ మరియు గురువారం వందేభారత్ ఎక్స్ప్రెస్ లకు కాగజ్ నగర్ లో హాల్టింగ్ ఇవ్వనున్నామని ఆయన తెలిపారు. దసరా మరియు దీపావళి ముందు ఈ రైళ్ల హాల్టింగులతో సిర్పూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ప్రయాణికులు ఈ రైళ్ల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యులు ప్రభాకర్ గౌడ్, బిజేపి నాయకులు సింధం శ్రీనివాస్, ప్రయాణీకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ విద్యకు ప్రయోగశాల కీలకం

**- ఎంపి నగేష్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**కడెం, సెప్టెంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ :**

విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని పరిశోధనలు చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గేడెం నాగేష్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం కడెం మండలం నచ్చన్ ఎల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో పిఎంసి నిధులతో నిర్మించిన సైన్సు ల్యాబ్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ వహించి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు ఎంపీ నగేష్ , ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సూచించారు. ప్రయోగాత్మకమైన బోధన ద్వారా ప్రతి గ్రామీణ ప్రాంత విద్యార్థికి సైన్సులో మెలకువలు తెలుసుకోవడానికి ఈ ల్యాబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు సైన్సు ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొవలన్నారు. ఇందులో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగల భూమన్న భూషణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కడెం మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్, స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శకుంతల, మండల విద్యాధికారి షేక్ హుస్సేన్, నచ్చన్ ఎల్లాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు గంగన్న, కాంగ్రెస్ మండల నాయకులు గొల్ల వెంకటేష్, ముస్కు రాజేందర్ రెడ్డి, ఆకుల లచ్చన్న, కడెం మండల యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.



సూర్య

సోమవారం 15 సెప్టెంబర్ 2025

# మున్సిపాలిటీల పరిధిలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,సెప్టెంబర్14, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మందమర్రి, క్యాతనపల్లి, చెన్నూర్ మున్సిపల్ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకులు, ఇతర పనులను వేగవంతం చేయాలని, మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతిరోజు ఇంటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని తెలిపారు. ప్రతి ఇంటికి నిరంతరంగా త్రాగునీటిని సరఫరా చేసేలా పనులను పర్యవేక్షించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని పన్నులను 100 శాతం వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వార్డులలో వీధి దీపాల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను తమ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అధికారులు సమన్వయంతో కృషి చేసి సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ కమిషనర్ రాయలింగు, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి కి చేయూత

**మంచిర్యాల టౌన్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థి శ్రీనాథ్ కి కళాశాల బృందం ఆర్థిక చేయూత అందించారు.శ్రీనాథ్ తండ్రి ప్రమాదవశాత్తు చెరువులో దిగి మరణించడం జరిగింది.ఆదివారం ప్రభుత్వ



డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్,బృందం శ్రీనాథ్ ఇంటికి వెళ్లి కలిసి, పరామర్శించి,తనకు మానసిక స్థైర్యాన్ని నింపారు.కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపక బృందం కలిసి 9000 రూపాయిలను తమవంతుగా విద్యార్థికి అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నరేందర్ రెడ్డి,కుమారస్వామి,మహేష్ కుమార్,నవీన్ కుమార్ ఇతర అధ్యాపక బృందం పాలుగోన్నారు.

## ఇంట్లోకి దూరిన కొండచిలువ

### భయాందోళనలో గ్రామస్తులు - మూడేళ్లలో మూడో ఘటన

**సిరికొండ, సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలం సూర్యపేట గ్రామంలో శనివారం రాత్రి కొండచిలువ ప్రవేశించి కలకలం రేపింది. భారీ వర్షం కారణంగా రాత్రి ఇళ్లలోనే కూర్చున్న ప్రజలు ఒక్కసారిగా ఈ దృశ్యం చూసి భయాందోళనకు గురయ్యారు.



గ్రామంలోని ఓ ఇంట్లోకి పెద్ద కొండచిలువ ప్రవేశించగా కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో పక్క ఇళ్ల వారు చేరుకున్నారు. అధికారులు లేదా అటవీ సిబ్బంది రాత్రివేళల్లో రాలేకపోవడంతో గ్రామస్తులే ధైర్యం చేసి దానిని చంపేశారు. గ్రామస్థుల వివరాల ప్రకారం గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏడాది ఒకటి చొప్పున కొండచిలువలు గ్రామంలోకి రావడం జరుగుతోందని, ఇప్పటివరకు మూడు కొండచిలువలు పట్టుబడగా, వీటి బరువు సుమారు 10 నుంచి 15 కిలోల మధ్యలో ఉందని తెలిపారు. పునరావృతమవుతున్న ఈ సంఘటనలతో గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే పిల్లలు, పశువుల భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆత్రుత వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నుండి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## బూటకపు ఎన్కౌంటర్లు ఖండిస్తున్నాం

### - ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి మేకల పోషమల్లు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్:** గరియబంద్ వద్ద జరిగిన బూటకపు ఎన్కౌంటర్ లో అమరుడైన జాడి వెంకటి అలియాస్ మంగమ్మ కు విప్లవ జోహార్లు అర్పించిన ఏఐఎఫ్టీయు రాష్ట్ర కార్యదర్శి మేకల పొచమల్లు, మంచిర్యాల జిల్లా నాయకులు ఆర్. రాజ్ కుమార్ తేదీ 14 సెప్టెంబర్ 2025 నాడు బెల్లంపల్లి మండలం సంద్ర వెల్లి గ్రామం చేరుకున్న జాడి వెంకటి మృతదేహం పైన అరుణపతాకం కప్పి విప్లవ జోహార్లు అరిపిస్తూ... దేశ సంపద కార్పొరేట్ సంస్థలకు, అంబానీ అదాని లకు



అప్పగించేందుకే కేంద్రం నరమేధం సాగిస్తుంది. మార్చి 2026 చివరి కల్ల సిపిఐ మావోయిస్టు లను తుడిచేస్తాం అంటు అమిత్ షా ప్రకటించడం ఈ దేశంలో అప్రజాస్వామ్యం స్థితి కి అద్దం పడుతుంది. సమాజంలో అసమానతలు ఉన్నంత కాలం తిరుగుబాట్లు ఉంటాయి. కేంద్రం నిర్భంధం తోనో, మానవ హననం తోనో ప్రజా ఉద్యమాలనుఅణిచివేస్తమానుకోవడం భ్రమ మాత్రమే. ఆదివాసుల హక్కుల కోసం, పిడిత ప్రజల విముక్తి కోసం తమ అమూల్యమైనప్రాణాలను అర్పించిన ప్రజా యుద్ధ వీరులకు ఏఐఎఫ్టియు వినమ్రంగా అంజలి ఘటిస్తుందన్నారు. గరియాబంద్ లోజరిగిన బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ చిఫ్ జస్టిస్ చే న్యాయ విచారణ జర్పించాలని ఏఐఎఫ్టియు రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తుందన్నారు.

## ఆడపిల్ల చదువు అందరికీ వెలుగు...

### - అక్షరాస్యతపై అవగాహన కల్పించడమే ముఖ్య లక్ష్యం...

### - కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య

**మంచిర్యాల, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ :** ఆడపిల్లలను చదిపేస్తే ఇంటిలో వెలుగు నిండుతుందని కార్మల్ పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ సారూప్య అన్నారు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని అండాలమ్మ కాలనీలో పాఠశాల



సిబ్బందితో కలిసి అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సిస్టర్ మాట్లాడుతూ, అక్షరాస్యత దినోత్సవం అంతర్జాతీయంగా జరపడానికి ఈనెల 8ని నిర్ణయించినట్లు చెప్పారు. 1965లో సెప్టెంబర్ 8వ తేదీన అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవంగా యునెస్కో ప్రకటించడం జరిగిందని, ఈ దినోత్సవాన్ని 1966 నుండి జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ దినోత్సవాన్ని జరపడానికి ముఖ్యకారణం వ్యక్తులు సంఘాలు, సమాజాలకు అక్షరాస్యతా ప్రాముఖ్యతను తెలియ జేయడం, అక్షరాస్యత పై విద్యార్థులకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిస్టర్ సోఫియా, సిస్టర్ క్లారా, స్టాఫ్ మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కౌట్ల (బి) మ్యాక్స్ నూతన పాలకవర్గం ఎన్నిక

**సారంగాపూర్,సెప్టెంబర్ 14 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కౌట్ల (బి) మ్యాక్స్ నూతన పాలకవర్గాన్ని ఆదివారం రోజు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎలిపెద్ది భూమారెడ్డి,ఉపాధ్యక్షులుగా సాధు రామారెడ్డి,కార్యదర్శిగా సోమిరెడ్డి నారాయణరెడ్డి,కోశాధికారిగా ఇప్ప వెంకట్ రెడ్డి, డైరెక్టర్లుగా గాజు లక్ష్మారెడ్డి,గోవింద్ రెడ్డి,మోహన్ రెడ్డి,సత్యపాల్ రెడ్డి,సాయందర్ రెడ్డిలను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.



### బిజెపి మండల అధ్యక్షుడు అమోల్‌ను

## పరామర్శించిన బలరాం జాదవ్

**సిరికొండ 14 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల బిజెపి మండల అధ్యక్షుడు బోయిన్ వాడ్ అమోల్ ప్రస్తుతం వైద్యం పొందుతున్న విషయం తెలిసిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం



ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆయనను పరామర్శించారు. అమోల్ ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ప్రథమ చికిత్సలు

### - బైంసా డివిజన్ అధ్యక్షులు మోహన్

**ముధోల్,సెప్టెంబర్14,సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ నిబంధనల మేరకే ఆర్ఎంపీ పీఎంపీ లు ప్రథమ చికిత్సలు నిర్వహించాలని బైంసా డివిజన్ ఆర్ఎంపి అసోసియేషన్ అధ్యక్షులు మోహన్ అన్నారు, తనూరు మండల కేంద్రంలో నూతనంగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీ లకు శిక్షణ విషయమై త్వరలోనే ప్రణాళికలు సిద్ధం చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు రాత్రి పగలు అనకుండా ప్రథమ చికిత్సలు నిర్వహిస్తున్న ఆర్ఎంపీ లను ప్రభుత్వం విస్మరించడం తగదని తెలిపారు. ప్రభుత్వ తీరు ఇలాగే కొనసాగితే ఆర్ఎంపీలు ఉద్యమాన్ని కొనసాగిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బైంసా మండల ఆర్ఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు కదం అర్జున్ పార్టీల్, ముధోల్ మండల అధ్యక్షులు దుర్గాప్రసాద్, డివిజన్ ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, మండలం మాజీ అధ్యక్షులు ప్రవీణ్, పాటు మండలానికి చెందిన పలువురు ఆర్ఎంపీ లు పాల్గొన్నారు.



# కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణి సంస్థ ఘనతను చాటాలి

## - ఏరియా జిఎం రాధాకృష్ణ




**మందమర్రి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.** సింగరేణి కార్మిక క్రీడాకారులు మెలకువలతో తమ క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి కోల్ ఇండియా స్థాయి పోటీల్లో సింగరేణి సంస్థ ఘనతను చాటి చెప్పాలని ఏరియా సింగరేణి జిఎం ఎన్ రాధాకృష్ణ ఆకాంక్షించారు. ఆదివారం ఏరియాలోని ఎల్లందు క్లబ్ లో వర్క్ పీపుల్ స్పోర్ట్స్%డ% గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 61 వ వార్షిక క్రీడోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా ఏరియా జిఎం రాధాకృష్ణ (ప్రెసిడెంట్ ఆఫ్ ( డబ్ల్యూపిఎస్&జిఏ) హాజరై పోటీలను



ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులకు ప్రతి సంవత్సరం క్రీడలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు, కళాకారులు కోల్ ఇండియా స్థాయి పోటీలలో రాణించి ప్రతి సంవత్సరం అనేక బహుమతులు సాధిస్తున్నారని తెలిపారు. క్రీడాకారులు మెలకువలతో ఆటలు ఆడాలని అప్పుడే విజయం సాధించడం సులువు అవుతుందని అన్నారు. క్రీడలు జీవితంలో ఎదుగుదలకు, ఆత్మ స్థైర్యానికి దోహదపడతాయని క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు ముందుకు సాగాలన్నారు. ఏరియా క్రీడాకారులు కోల్ ఇండియా పోటీలకు ఎంపికై పతకాలు సాధించి సింగరేణికి, ఏరియాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అయన కోరారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి తోడ్పడతాయని, ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మిక క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలన్నారు. అనంతరం టేబుల్ టెన్నిస్, షటిల్ బాడ్మింటన్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, పోటీలను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ఏరియా ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్



శ్యాంసుందర్, సీనియర్ పిఓ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, డబ్ల్యూపిఎస్ టీఏ & జిఏ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ , జనరల్ కెప్టెన్ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి

**కడెం, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఆదివారం కడెం మండలం సారంగాపూర్ గ్రామంలో 12 లక్షల తో అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణానికి, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం గ్రామంలో ఇటువల నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను,ఎమ్మెల్యే పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణం పనులు నాణ్యత కలిగి ఉండేలా అధికారులు, పర్యవేక్షించాలని అన్నారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు,వీడీసీ సభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే బొజ్జుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# గుంతలమయంగా మారిన రోడ్డు

## - రహదారిగుండా వెళ్లే ప్రయాణికుల అవస్థలు.

**నిర్మల్ , సూర్య మేజర్ న్యూస్.**



నిర్మల్ మండలంలోని కొండాపూర్ బైపాస్ నుంచి అక్కపూర్, ముక్తపూర్, సోన్ మండలాలకు వెళ్లే లింక్ రోడ్డు అధ్వానంగా మారింది. రోడ్డుపై అడుగుకో గుంత ఉండడంతో వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గాన్ని నిత్యం ఉపయోగించే ప్రజలు ఆర్ అండ్ & అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

# సింగరేణిలో తేలని లాభాల వాటా...!

- సంస్థ లాభాల ప్రకటనకు ఆలస్యం బకాయిల కొరతే కారణమా..?
- లాభాల ప్రకటన, వాటా చెల్లింపులపై ఏఐటీయూసీ, ఐఎన్టియూసిల వైఫల్యం




**మందమర్రి, సెప్టెంబర్ 14, సూర్య మేజర్ న్యూస్.**

కోల్ ఇండియాలో పిఎల్ఆర్ పై 7 రోజుల్లో సమావేశం కానున్న తరుణంలో నేటి వరకు సింగరేణి యాజమాన్యం లాభాల వాటా తేల్చడం లేదు. నష్టాల్లోకి వెళ్లిన సంస్థను కార్మికులు కష్టపడి లాభాల్లోకి తీసుకువచ్చి లాభాల్లో నుండి వాటా తీసుకుంటున్న ఘనత కేవలం సింగరేణి కార్మికులకే దక్కుతుంది. అలాంటి సింగరేణి కార్మికులు వారి చెమటోడ్చి ఉత్పత్తిని తీసి సంస్థను గత 20 సంవత్సరాలకు పైగా లాభాల్లోకి నడిపిస్తూ ప్రభుత్వ దయాదాక్షిణ్యలతో లాభాల వాటాను క్రమ క్రమంగా పెంచుకుంటూ ఇప్పటి వరకు 33శాతం వాటా కార్మికులు తీసుకుంటున్నారు. గతంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్నప్పుడు జూన్, జూలైలో ఇప్పించిన లాభాల వాటా నేడు అదే సంఘం గుర్తింపు సంఘంగా ఉన్నప్పటికీ నేటికీ లాభాలు చెప్పకపోవడంతో పోరాటాల సంఘం ఎందుకు యాజమాన్యానికి అనుకూలంగా మారిందని పలువురు కార్మికులు అనుకుంటున్నారు.

### దసరాకు 15 రోజులు ఉన్న తేలని లాభాలు

తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు సంస్థకు వచ్చిన లాభాలను ప్రతి దసరాకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తున్నది. పోరాటాల సంఘమైన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచిన నిన్న జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో కనీసం లాభాల సంస్థకు వచ్చిన లాభాలను సైతం ప్రకటింప చేయడంలో విఫలమైనందున కార్మికులందరూ గుర్తింపు సంఘమును పట్ల విముఖత వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే లాభాలు ప్రకటించాల్సిన యాజమాన్యం ప్రకటించకపోగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ప్రతి పత్రాలు ఇచ్చుకుంటూ కాలయాపన చేస్తూ పండగకు 15 రోజుల ముందు కూడ లాభాలు ప్రకటింప చేయకపోవడం పట్ల కార్మిక సంఘాలపై నమ్మకం కోల్పోతున్నామని అనుకొంటున్నారు.

### సింగరేణి సంస్థలో డబ్బులు ఉన్నాయా.... లేవా....?



సంస్థకు ఇప్పటికే దాదాపు 42 వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఆ డబ్బులు లేకపోవడంతోనే లాభాల ప్రకటన ఆలస్యం చేస్తున్నారని పలువురు కార్మికులు అనుకొంటున్నారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వచ్చిన లాభాల వాటా విషయంలో తమ ప్రభుత్వం గొప్పదనం చెప్పుకోవడమే సరిపోతుంది కానీ సంస్థకు వచ్చే బకాయిలను వసూలు చేయించడం ఎందుకు దృష్టి పెట్టడం లేదని విమర్శలు సైతం లేకపోలేదు. గత సంవత్సరం సంస్థ అభివృద్ధి కోసం పక్కకు పెట్టిన డబ్బులను ఏం చేశారో తెలపాలని, అసలు ఈ సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలు ప్రతిపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగా విమర్శిస్తున్నా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు శాలువాలు కప్పడం వినతి పత్రాలు ఇవ్వడం యాజమాన్యం సాలకూత వ్యక్తం చేసిందని చెప్పడం ఆనవాయితీగా దసరాకు ఇప్పిస్తామని చెప్పడం మినహా ఏమి చెప్పలేక పోతుండడంతో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల పట్ల కార్మికులు వ్యతిరేకతతో ఉన్నట్లు తెలుస్తుంది.

### లాభాలను ప్రకటింప చేయని గుర్తింపు సంఘం ఎన్నికలెందుకు

సింగరేణి సంస్థ చైర్మన్ బలరాంతో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో పోరాటాల సంఘంగా చెప్పుకునే గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ యాజమాన్యంచే కనీసం సంస్థ లాభాలు చెప్పించలేని గుర్తింపు సంఘం హోదా ఎందుకనే విమర్శలకు గురవుతుంది. అంగీకారం కుదిరిన అంశాలపై సర్క్యులర్ల మాట పక్కకు పెట్టిన ఇప్పటికే ప్రకటించాల్సిన లాభాలపై సంస్థచే ప్రకటింప చేయక బహిష్కరించడం సరైనది కాదని పలువురు అంటున్నారు. గత నెలలో సంస్థ చైర్మన్ 5000 వరకు లాభాలు వచ్చినట్లు ప్రకటించగా అడిట్ పూర్తి అయినా నేటికీ సంస్థ లాభాలను తెలియచేయకపోవడానికి సంస్థ బకాయిల కొరతే కారణమా అని పలువురు కార్మికులు అనుకుంటున్నారు. గుర్తింపు సంఘం పనిచేయకుండా ప్రాతినిధ్య సంఘం ఆయన సర్కార్ సంఘం నేటికీ వినతి పత్రాలు శాలువాలకే పరిమితమైందని, ప్రతిపక్ష కార్మిక సంఘాలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

### లాభాలపై కార్మికుల పెదవి విరుపు

ఇప్పటికే ఆడిట్ కాకముందే యాజమాన్యం సంస్థ చైర్మన్ 5000 వేళ కోట్ల లాభాలను చూచాగా ప్రకటించిన నేపథ్యంలో ఆడిట్ పూర్తయినా ఇప్పటివరకు సంస్థ నికర లాభాలను ప్రకటింప చేయకపోవడం పట్ల సంస్థకు ఎన్నికలు నిర్వహించాలని కోర్టుకు వెళ్లిన ఏఐటీయూసీతో చేతకాదని తేలిపోయిందని, ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని ఎందుకు పోరాటాలకు పిలుపునివ్వకపోవడానికి ఏమైనా లోపాయికారి ఒప్పందాలు ఉన్నాయా అని కార్మికులు అనుకుంటున్నారు.



లాభాలు ప్రకటించక బదనామవుతున్న సింగరేణి సంస్థ, గెలిచిన సంఘాలుఆడిట్ పూర్తయిన వెంటనే సంస్థ లాభాలు ప్రకటించడం ప్రభుత్వం వాటా ప్రకటించడం ఆనవైతిగా వస్తుండేది కానీ ఇప్పటికే లాభాలు ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ఈ యాజమాన్యం, గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి ఐఎన్టియుసి సంఘాలు కార్మికుల్లో బదనామవుతున్నది. ఇంత బదనామవుతున్న ఎందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రతిపక్ష సంఘాలు బహిర్గతంగా పదే పదే విమర్శిస్తున్నాయి. గెలిచిన సంఘాలు యాజమాన్యానికి అనుకూలంగా మారి పోరాటాలకు దూరమయ్యారని ప్రతిపక్ష సంఘాలైన సిఐటియు, హెచ్ఎంఎస్, టీబీజీకేఎస్ లాంటి సంఘాలు వినతి పత్రాలు ఇవ్వడం ధర్నాలు చేయడం ఆందోళన చేస్తున్న యాజమాన్యం స్పందించకపోవడం సరైన విధానం కాదని, రాజకీయ జోక్యం సంస్థకు అంతా మంచిది కాదని విమర్శిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికలు లేని కోల్ ఇండియాలో 22న పిఎల్ఆర్ బోనస్ పై సమావేశం నిర్వహిస్తుండగా సింగరేణిలో లాభాలను ప్రకటించకపోవడం పట్ల అసలు సంస్థకు లాభాలు వచ్చాయా లేదా కేవలం లెక్కలకే చెబుతున్నారా అనే అనుమానం కలుగుతున్నదని, సంస్థ లాభాల నుండి డివిడెంట్లు తీసుకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తూ ఉండకుండా సంస్థ బకాయిలు కాబట్టి 35 శాతం వాటాను చెల్లించాలని పలువురు కార్మికులు కోరుకుంటున్నారు.